# మహారథి స్థితి యొక్క గుణాలు మరియు కర్తవ్యం ..... 26-3-70

ఈరోజు మాట్లాడాలా లేక మాటకి అతీతంగా వెళ్ళాలా? మాటలకి అతీతంగా వెళ్ళే స్థితి మంచిగా అనిపిస్తుందా లేక మాటలలోకి వచ్చే స్థితి మంచిగా అనిపిస్తుందా? (రెండూ ఇష్టమనిపిస్తున్నాయి) ఎక్కువగా ఏది ఇష్టమనిపిస్తుంది? మాట్లాడుతూ కూడా మాటలకి అతీతం అయ్యే స్థితి ఉంటుందా? రెండూ వెనువెంట ఉంటున్నాయా లేక మాట్లాడకుండా ఉన్నప్పుడు అతీతస్థితి ఉంటుందా? మాట్లాడుతూ కూడా అతీతస్థితిలో ఉండవచ్చు అంటున్నారు మరి ఎప్పుడు ఉంటారు? ఈ స్థితిలో స్థితులవ్వడానికి ఎంత సమయం కావాలి? ఇప్పుడు అవ్వగలరా? కొన్ని నెలలు లేదా కొన్ని సంవత్సరాలు కావాలా? అభ్యాసం ఇప్పటి నుండి మొదలు పెట్టగలరా లేక కార్యవ్యవహారాలలో అభ్యాసం చేయటం కుదరదా? అభ్యాసం ఉండగలదు అంటే ఇప్పటి నుండి చేయగలరా? మహారథులు అనబడేవారికి అభ్యాసం మరియు ప్రత్యక్షస్వరూపం రెండూ

Created by Universal Document Converter

వెనువెంట ఉండాలి. మహారథులు మరియు గుఱ్ఱపు సవారీలలో తేడాయే ఇది ఉంటుంది. మహారథులకి గుర్తు – అభ్యాసం చేస్తారు, ప్రత్యక్షంలో జరుగుతుంది. గుఱ్ఱపు సవారీలు అభ్యాసం చేసిన తర్వాత ప్రత్యక్షంలోకి వస్తారు. మరియు కాలిబలం వారు ప్లాన్స్ ఆలోచిస్తూ ఉంటారు. ఈ తేడా ఉంటుంది. పిల్లల నోటి నుండి ఎప్పుడు ఈ మాట కూడా రాకూడదు – ధ్యాస ఉంది, అభ్యాసం చేస్తాము అని. ఇప్పుడు ఈ స్థితి కూడా దాటిపోయింది. ఇప్పుడు ఏ సంకల్పం చేస్తున్నారో ఆ కర్మ జరగాలి. సంకల్పం మరియు కర్మలో తేడా ఉండకూడదు. అవి చిన్నతనం యొక్క విషయాలు. సంకల్పం చేయటం, ప్లాన్స్ తయారుచేయటం, తర్వాత వాటి ప్రకారం నడవటం ఇప్పుడు ఆరోజులు కాదు. ఇప్పుడు చదువు ఎంత వరకు చేరుకుంది? ఇప్పుడు అంతిమస్థితిలో ఉన్నారు. మహారథుల గుణాలు మరియు కర్తవ్యం ఏమిటి అని వాటిపై ధ్యాస ఉండాలి. ఈరోజు అది చెప్పడానికి మరియు అంతిమస్థితి యొక్క స్వరూపం సాక్షాత్కారం చేయిచండానికే వచ్చాను. సేవాధారులు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, ఏమి చెప్పాలి, ఏమి చెప్పకూడదు అవి ఇప్పటినుండి ధారణ చేయటం ద్వారా అంతిమమూర్తిగా అవుతారు. సాకారంలో ఉదాహరణ చూసారు కదా – అభ్యాసం మరియు ప్రత్యక్షస్వరూపం సమానంగా ఉండేవా లేక వేర్వేరుగా ఉండేవా? ఏది ఆలోచించేవారో అదే కర్మ చేసేవారు. పిల్లల కర్తవ్యమే అనుసరించడం. అడుగుపై అడుగు వేయాలి. పూర్తి అడుగు వేయటం అంటేనే అడుగుపై అడుగు వేయాలి. ఎలా ఉన్నారో అలా అనుసరించాలి. ఆ స్థితి ఎప్పుడు వస్తుంది? మహారథుల నోటి నుండి ఎప్పుడో అనే మాట రాదు. ఎప్పుడో చేస్తారా లేక ఇప్పుడే చేస్తారా? ఎప్పుడో అనే మాట శోభించదు. ఎప్పుడో అనే మాటయే బలహీనతను రుజువు చేస్తుంది. ఒకటి – చేసి చూపిస్తాము అనటం, రెండవది – చేస్తాము, ఆలోచిస్తాము అనటం.

ధైర్యం ఉంది కానీ నమ్మకం లేదు. నమ్మకధారుల మాటలు ఇలా ఉండవు. నమ్మకధారి అంటేనే నిశ్చయబుద్ధి. 1. మనసా, వాచా, కర్మణా ప్రతి విషయంలో నిశ్చయబుద్ధిగా ఉంటారు. కేవలం జ్ఞానం మరియు బాబా పరిచయం ఇంత వరకే నిశ్చయబుద్ధిగా కాదు, సంకల్పం కూడా నిశ్చయబుద్ధిగా, మాటలో కూడా నిశ్చయం ఉంటుంది ఎప్పుడూ ధైర్యహీనమైన మాట ఏదీ రాదు. వారినే మహారథి అంటారు. మహారథి అంటే అర్థమే మహాన్. పరస్పరం ఏమి ప్లాన్స్ తయారుచేసారు? క్రొత్తప్రపంచం యొక్క ప్లాన్ ప్రత్యక్షంలోకి వచ్చే ప్లాన్ తయారుచేసారా? క్రొత్త ప్రపంచం యొక్క ప్లాన్ ప్రత్యక్షంలోకి రావటం అంటే పాత ప్రపంచం యొక్క ఏ విషయం మరలా ప్రత్యక్షంలోకి రాకూడదు. అందరు అంటున్నారు, కానీ కొంతమంది మనస్సుతో, కొంతమంది నోటితో అంటున్నారు చాలా ప్లాన్స్ తయారుచేస్తున్నారు కానీ ఇప్పుడు ప్రత్యక్షంలో చూడాలి. ఈ సంకల్పాన్ని కూడా సదాకాలికంగా తొలగించడమే మహారథుల పని. అందరి దృష్టి ఇప్పుడు మధువనంలో ఉన్న ముఖ్య రత్నాలపై ఉంది. ఆ దృష్టికి ఇప్పుడు మీరు మారిన విషయాలే కనిపించాలి. పాత దృష్టి, పాత వృత్తి ఉండకూడదు. అప్పుడే అంతిమ నగాధా మ్రోగుతుంది. ఇది సాధారణ సంఘటన కాదు, అద్భుతమైన సంఘటన అని. ఈ సంఘటనలో ఎటువంటి స్వరూపాన్ని తయారుచేసుకోవాలి అంటే మీ అందరి మాటలు అందరికీ సాక్షాత్తు బాబా యొక్క మాటలు వలె అనుభవం కావాలి.

2. అందరి సంస్కారాలలో బాప్‌దాదా యొక్క సంస్కారాలే కనిపించాలి. మీ సంస్కారాలు కాదు. అన్ని సంస్కారాలను తొలగించుకుని ఏ సంస్కారాలను నింపుకోవాలి? బాప్‌దాదా యొక్క


Created by Universal Document Converter

సంస్కారాలు నింపుకోవాలి. వీరు సాక్షాత్తు బాప్‌దాదా వలె తయారయ్యి వచ్చారు అని అందరూ అనుకోవాలి. అందరినీ ఇలా చేయాలి. ఏ పాత సంకల్పాలు, సంస్కారాలు ఎదురుగా రాకూడదు. కనుక మొదట ఇది పరిశీలన చేసుకోండి - ఇది బాప్‌దాదా యొక్క సంస్కారమేనా? ఒకవేళ బాప్‌దాదా యొక్క సంస్కారాలు కాకపోతే వాటిని అసలు చేయకండి. బుద్ధిలో సంకల్ప రూపంలో కూడా తాకకండి. ఎలా అయితే నేరవస్తువులను తాకరో అదేవిధంగా బాప్‌దాదా సమానమైన సంస్కారాలు అవ్వని వాటిని కూడా తాకకండి. ఇది చేయకూడదు అని నియమం పెట్టుకుంటారు కదా ఎటువంటి పరిస్థితి వచ్చినా దానిని చేయరు కదా! పరిస్థితిని ఎదుర్కొంటారు ఎందుకంటే ఇది చేయాలి అనే లక్ష్యం పెట్టుకున్నారు అలాగే మీ సంస్కారాలలో బాప్‌దాదా సంస్కారాలు కాని వాటిని అసలు తాకకండి. దేహము, దేహసంబంధీకుల మెట్లు అయితే ఎక్కేశారు కానీ ఇప్పుడు బుద్ధిలో కూడా ఈ సంస్కారాలను ప్రత్యక్షం కానివ్వకండి. ఎటువంటి సంస్కారాలు ఉంటే అటువంటి స్వరూపం తయారవుతుంది. ఎవరి సంస్కారాలు సరళంగా, మధురంగా ఉంటాయో ఆ సంస్కారాలే స్వరూపంలోకి వస్తాయి. ఎప్పుడైతే సంస్కారాలు బాప్‌దాదా సమానంగా అయిపోతాయో అప్పుడు బాప్‌దాదా స్వరూపం అందరికీ కనిపిస్తుంది. బాప్‌దాదా ఎలా ఉన్నారో అవే గుణాలు, అదే కర్తవ్యం, అవే మాటలు, అవే సంకల్పాలు ఉండాలి. అప్పుడే అందరి నోటి నుండి వీరు వారిలా అనిపిస్తున్నారు అని రావాలి వస్తుంది. ముఖం వేరు కానీ గుణాలు అవే. కానీ ముఖంలో ఆ గుణాలు రావాలి.

ఇప్పుడు బాప్‌దాదా పిల్లలపై ఇదే ఆశ పెట్టుకుంటున్నారు - అందరు స్నేహి, సఫలతా సితారలే మరియు పురుషార్థి సితారలు. సేవాధారి పిల్లల పురుషార్థం సఫలతా సహితంగా ఉంటుంది. నిమిత్తంగా పురుషార్థం చేస్తారు కానీ సఫలత ఉండే ఉంటుంది. ఇప్పుడు ఏమి చేయాలో అర్థమైందా! ఏది ఆలోచిస్తున్నారో, ఏది చెప్తున్నారో అదే చేయాలి. ఆలోచిస్తాం, చూస్తాం, ఆలోచన అయితే ఇలాగే ఉంది ఇలాంటి మాటలు విన్నప్పుడు ఇప్పటి వరకు ఇవి ఎందుకు అని నవ్వుకుంటున్నారు. ఇప్పుడు ఈ విషయాలు ఎలా అనిపిస్తున్నాయంటే ముసలివారు అయిన తర్వాత ఎవరైనా బొమ్మలతో ఆడుకుంటూ ఉంటే ఎలా అనిపిస్తుంది? బాప్‌దాదా కూడా నవ్వుకుంటున్నారు ముసలివారు అయిన తర్వాత కూడా అప్పుడప్పుడు చిన్నతనం యొక్క ఆటలో నిమగ్నం అయిపోతున్నారని. బొమ్మల ఆట ఎలా ఉంటుందో తెలుసా? మొత్తం జీవితం వాటితో తయారుచేస్తారు. చిన్నవారి నుండి పెద్దగా చేస్తారు, మరలా స్వయంవరం చేస్తారు.... అలాగే పిల్లలు కూడా కొన్ని విషయాల యొక్క, కొన్ని సంకల్పాల రచన రచిస్తున్నారు, తిరిగి వాటిని పాలన చేస్తున్నారు, పెంచి పెద్దవారిని చేస్తున్నారు మరలా వాటితో స్వయమే విసిగిపోతున్నారు. ఇది బొమ్మలాట అవ్వలేదా? మరలా స్వయమే ఆశ్చర్యపోతున్నారు. ఇప్పుడు ఈ విధమైన రచన రచించకూడదు. బాప్‌దాదా వ్యర్థ రచన రచించరు. పిల్లలు వ్యర్థ రచన రచించి మరలా వాటిని తొలగించుకోవడానికి పురుషార్థం చేస్తున్నారు. అందువలన అటువంటి రచన రచించకూడదు. ఒక సెకనులో మంచి రచన కూడా వెంటనే చేస్తున్నారు మరియు అంత వేగంతోనే వ్యతిరేక రచన కూడా రచిస్తున్నారు. ఒక సెకనులో ఎన్ని సంకల్పాలు నడుస్తాయి? వాటిని రచించి, వాటికి సమయం ఇచ్చి మరలా వాటిని సమాప్తి చేసుకునే ప్రయత్నం చేసే అవసరమేముంది? ఇప్పుడు ఈ రచనకి బ్రేక్ వేయాలి. వారు జనసంఖ్యని నియంత్రణ చేస్తున్నారు కదా? ఇక్కడ కూడా సంకల్పాలను ఉత్పన్నం చేస్తున్నారు ఇది కూడా జన్మ కదా! అక్కడ జనసంఖ్య


Created by Universal Document Converter

అతిలోకి వెళ్ళిపోతుంది, ఇక్కడ సంకల్పాల సంఖ్య అతిలోకి వెళ్ళిపోతుంది. ఇప్పుడు దీనిని కంట్రోల్ చేయాలి. పురుషార్థం యొక్క బలహీనత కారణంగా సంకల్పాల రచన జరుగుతుంది. అందువలన ఇప్పుడు వాటిని నామరూపాలు లేకుండా సమాప్తి చేయాలి. పాత విషయాలు, పాత సంస్కారాలు ఎప్పటివో పాత విషయాల వలె అనుభవం అవ్వాలి. ఇవి ఎంతో పాత విషయాలు, మాకు తెలియనే తెలియవు ఇలా నామరూపాలు కూడా సమాప్తి అయిపోవాలి. ఇప్పుడు భాష కూడా మారాలి. ఇప్పటి వరకు కొన్ని మాటలు ఎలా వస్తున్నాయంటే సంపూర్ణస్థితికి సంబంధించి రావటంలేదు. అందువలనే ఇప్పటినుండి సంకల్పాలు కూడా అవే చేయాలి, అవే మాటలు మాట్లాడాలి, అదే కర్మ చేయాలి. ఈ భట్టీ తర్వాత అందరి ముఖంలో సంపూర్ణత యొక్క మెరుపు కనిపించాలి. అప్పుడే మీరు సంపూర్ణతను సమీపంగా తీసుకురాగలరు. అప్పుడే నెంబర్‌వారీగా ఇతరులను కూడా సమీపంగా తీసుకురాగలరు. ఒకవేళ మీరే అంతిమంలో తయారైతే ఇతరులు ఏమి చేస్తారు?

సాకారరూపంలో కూడా సంపూర్ణతను సమీపంగా తీసుకువచ్చారు. సాకార రూపంలో సంపూర్ణత అనేది సంపన్న రూపంలో కనిపించేది. సాకారరూపం మరియు సంపూర్ణరూపం వేరుగా కనిపించేవా? అలాగే మీ సాకార స్వరూపం కూడా వేరుగా కనిపించకూడదు. సాకారరూపంలో ఏ ముఖ్యగుణం స్పష్టంగా కనిపించేది? ఆ గుణం ద్వారా సంపూర్ణత కూడా సమీపంగా కనిపించేది? ఆ గుణం ఏమిటి; దానిని చూసి అందరు సాకారంలో కూడా అవ్యక్త అనుభవం అవుతుంది అనేవారు. ఆ గుణం ఏమటి? (అందరు చెప్పారు) అన్ని విషయాల యొక్క రహస్యం ఒకటే. కానీ ఆ స్థితిని ఉపరామ్‌స్థితి అంటారు. తన దేహంతో కూడా ఉపరామ్. ఉపరామ్ మరియు సాక్షి. సాక్షిగా అయినవారే ఉదాహరణ అవ్వగలరు. సాక్షి దృష్టి యొక్క ఉదాహరణని ఎదురుగా ఉంచుకోవాలి.

3. ఒకటి - మీ బుద్ధితో ఉపరామ్ అవ్వాలి, సంస్కారాలతో కూడా ఉపరామ్ అవ్వాలి. నా సంస్కారాలు అని నాది అనే దానితో కూడా ఉపరామ్ అవ్వాలి. నేను ఇలా భావిస్తున్నాను..... ఇలా నేను అనే భావంతో కూడా ఉపరామ్ అవ్వాలి. నేను ఇలా భావిస్తున్నాను అని కాదు, ఇది బాప్‌దాదా యొక్క శ్రీమతం అనాలి. బుద్ధిలో జ్ఞానం నిండిన తర్వాత నేను అనే భావన ఏదైతే వస్తుందో అది కూడా నష్టం చేస్తుంది. ఒకటి - నేను శరీరాన్ని అనేది వదలాలి. రెండు - నేను ఇలా భావిస్తున్నాను, నేను తెలివైనవాడిని, నేను జ్ఞానీ ఆత్మను, నేను బుద్ధివాన్ ఆత్మను.... ఇలా నేను అనేది తొలగించుకోవాలి. ఎక్కడ నేను అనే మాట వస్తుందో అక్కడ బాప్‌దాదా స్మృతి రావాలి. ఎక్కడైతే నా భావం అని వస్తుందో అక్కడ బాప్‌దాదా శ్రీమతం స్మృతి రావాలి. ఒకటి - నేను మరియు రెండు - నాది వీటిని తొలగించుకోవాలి. ఇవి కూడా మనల్ని పడేస్తాయి. నేను మరియు నాది, నీవు మరియు నీది ఈ నాలుగు మాటలను తొలగించుకోవాలి. ఈ నాలుగుమాటలే సంపూర్ణత నుండి దూరం చేస్తాయి. ఈ నాలుగు మాటలను సంపూర్ణంగా తొలగించుకోవాలి. సాకార బాబా యొక్క అంతిమ మాటలను పరిశీలించారా? ప్రతి మాటలో ఏమి విన్నారు? బాబా, బాబా. 4. సేవలో సఫలత రాకపోడానికి ఏ విషయంలో తేడా ఉంది, ప్రతి మాటలో బాబా, బాబా అంటూ చెప్తే ఎవరికైనా బాణం తగులుతుంది అని చెప్పేవారు. ఎప్పుడైతే బాబా, బాబా అని స్మృతి వస్తుందో అప్పుడు నేను - నాది, నీవు-నీది అనేవి సమాప్తి అయిపోతాయి. అప్పుడిక ఏ స్థితి ఉంటుంది? ప్రతి విషయం స్వచ్ఛం అయిపోతుంది అప్పుడు


Created by Universal Document Converter

స్వచ్ఛమైన స్మృతిలో ఉండగలరు. ఇప్పుడు బిందురూప స్థితిలో స్థితులవ్వటంలో శ్రమ అనిపిస్తుంది కదా ఎందుకు? మొత్తం రోజంతటిలో స్థితి స్వచ్ఛంగా లేని కారణంగా స్వచ్ఛమైన స్మృతి ఉండటం లేదు. అక్కడక్కడ నాది - నేను, నీవు - నీది అనేది వచ్చేస్తుంది. ఆదిలో చెప్పాను కదా -బంగారు సంకెళ్ళు కూడా తక్కువైనవి కాదు. ఆ సంకెళ్ళు తమ వైపు ఆకర్షితం చేస్తాయి. ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి. పూర్తిగా అతీతబుద్ధి, పూర్తిగా స్వచ్ఛత ఉండాలి. మార్గం స్పష్టంగా ఉంటే చేరుకోవటంలో ఎంత సమయం పడుతుంది? అదే మార్గంలో విఘ్నాలు ఉంటే చేరుకోవటానికి కూడా సమయం పడుతుంది. విఘ్నాలు ఉన్నాయి అందువలనే స్వచ్ఛమైన స్మృతిలో కూడా విఘ్నం వస్తుంది. ఇప్పుడు దీనిని తొలగించుకోవాలి. ఎప్పుడైతే మీరు చేస్తారో మిమ్మల్ని చూసి అందరు చేస్తారు. నెంబర్ ప్రకారం స్థితికి చేరుకోవాలి. మీరు చేరుకున్నప్పుడే ఇతరులు చేరుకుంటారు. ఇంత భాధ్యత ఉంది. సంకల్పంలో, వాణిలో, కర్మలో లేక సంబంధంలో లేదా సేవలో ఒకవేళ ఏదైనా హద్దు ఉండిపోతే ఆ హద్దు బంధనలో బంధించేస్తుంది. బేహద్‌స్థితిలో ఉండటం ద్వారానే బేహద్ రూపంలో స్థితులవుతారు. ఇప్పుడు ఏదైతే కల్తీ ఉందో దానిని తొలగించుకోవాలి. కల్తీని తొలగించుకోవడానికే ఈ బట్టీ. సాక్షాత్తు బాప్‌దాదా యొక్క స్వరూప సంఘటనగా ఉండాలి. ఇప్పుడు ఈ సంపూర్ణత యొక్క ముద్ర వేసుకోవాలి. వర్తమాన సమయం నుండే సంపూర్ణస్థితి ఉండాలి. ఇది మహారథుల కర్తవ్యం. ఇప్పుడింకా ఏమి చేయాలి? స్కాలర్‌షిప్ ఎవరు తీసుకుంటారు? స్కాలర్‌షిప్ తీసుకునేవారు ఇప్పుడు ప్రత్యక్షంగా సాక్షాత్కారం అవుతారు. బాప్‌దాదా గుప్తంగా ఉన్నారు కనుక పిల్లలైన మేము కూడా గుప్తంగా ఉండాలి అని అనుకోకండి. పిల్లలు స్టేజ్‌పై ప్రత్యక్షం అవ్వాలి.

పిల్లలే ప్రత్యక్షం అవ్వాలి. సేవావేదికపై కూడా ఎవరు ప్రత్యక్షం అవుతారు? సంపూర్ణత యొక్క ప్రత్యక్షతను కూడా స్టేజ్‌పైకి తీసుకురావాలి. అంతిమం వరకు గుప్తంగానే ఉంటాము అని భావించకండి. బాప్‌దాదా గుప్త పాత్ర ఉంది కానీ పిల్లలకు కాదు. ఇప్పుడు దానిని ప్రత్యక్షంలోకి తీసుకురండి. ఇప్పుడు ఏ సేవ చేయాలో తెలిసిందా? సమ్మేళనం చేసారు ఇంతేనా సేవ? దీనితో పాటు వెనువెంట ఏ శ్రేష్ఠ సేవ చేయాలి? ఇప్పుడు మీ వృత్తి మరియు దృష్టిని మార్చుకోవడమే ముఖ్య సేవ. 5. దృష్టి ద్వారా అద్భుతం అని ఏదైతే మహిమ ఉందో ఆ దృష్టి మరియు వృత్తి యొక్క సేవని ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. వాచా అయితే ఒక సాధనం, కానీ కొందరిని సంపూర్ణ స్నేహం మరియు సంబంధంలోకి తీసుకురావాలి దాని కొరకు వృత్తి మరియు దృష్టి యొక్క సేవ జరగాలి. ఈ సేవ ఒక స్థానంలో కూర్చుని, ఒక సెకనులో అనేకులకి చేయగలరు. ఈ ప్రత్యక్ష ఉదాహరణ చూస్తారు. మీ వృత్తి ద్వారా ఎటువంటి తమోగుణీ ఆత్మలైనా అనుభవం చేసుకుంటారు. ఆదిలో ఇంట్లో కూర్చుని ఉండగానే బాప్‌దాదా సాక్షాత్కారం అయ్యేది కదా! అలాగే ఇప్పుడు మీరు దూరంగా కూర్చుని మీ శక్తిశాలి వృత్తి ద్వారా ఎవరో చేయి పట్టుకుని తీసుకువస్తున్నట్లు వారికి అనుభవం చేయిస్తారు. ఎటువంటి నాస్తికులైనా, తమోగుణీ ఆత్మలైనా మారిపోతారు. ఇప్పుడు ఈ సేవ చేయాలి. కానీ ఈ సేవలో సఫలత పొందాలంటే మీ వృత్తి ఇతర విషయాల నుండి ముక్తి అయి స్పష్టంగా ఉండాలి. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించాలి! ప్రతి ఒక్కరికీ తమ తమ సేవలు ఉన్నా కానీ యజ్ఞ బాధ్యత, తమ సెంటర్ యొక్క బాధ్యత సమానంగా భావించాలి. ఈ విషయంలో స్వయం అవకాశం కోరాలి. వాణితో పాటు వెనువెంట వృత్తి మరియు దృష్టిలో ఎంత శక్తి ఉండాలంటే ఎవరి సంస్కారాలనైనా తక్కువ


Created by Universal Document Converter

సమయంలో మార్చగలగాలి. వాణితో పాటు వృత్తి మరియు దృష్టి కలవకపోతే సఫలత రాదు – ఇదే ముఖ్యసేవ. ఇప్పటి నుండే బేహద్ సేవలో బేహద్ ఆత్మలను ఆకర్షితం చేయాలి. ఏ సేవ ద్వారా అయితే ప్రజలు తయారవుతారు అని మీరు భావిస్తున్నారో ఆ ప్రజలు ప్రదర్శని ద్వారా తయారవుతున్నారు ఇప్పుడు మీరు బేహద్‌గా సుఖం ఇవ్వాలి. అప్పుడే విశ్వమంతా మిమ్మల్ని సుఖదాతగా అంగీకరిస్తుంది. విశ్వమహారాజుని విశ్వదాత అంటారు కదా! ఇప్పుడు మీరు అందరికీ సుఖం ఇచ్చినప్పుడే మిమ్మల్ని అందరు సుఖదాతగా అంగీకరిస్తారు. అందువలన ఇప్పుడు ముందుకి వెళ్ళాలి. ఒక్క సెకనులో అనేకుల సేవ చేయగలరా? ఏ విషయంలోనైనా ఫీల్ అయితే ఫెయిల్ అయిన దానికి గుర్తు. ఏ విషయంలోనైనా, సంస్కారాలలోనైనా, సంప్రదింపుల్లో అయినా, సేవలో అయినా ఫీల్ అయ్యారంటే ఫెయిల్  అయినట్లే. ఈరోజులలో 3 నెలలకి ఒకసారి పరీక్ష పెడుతున్నారు దానిలో ఫెయిల్ లేదా పాస్ అయితే ఆ మార్కులు అంతిమంలో నెంబర్ లభిస్తుంది. ఎవరైతే మాటిమాటికి ఫెయిల్ అయిపోతారో వారు అంతిమంలో కూడా ఫెయిల్ అయిపోతారు. దీనికొరకు పూర్తిగా ఆవేశరహితంగా అవ్వాలి. అప్పుడే పూర్తిగా పాస్ అయినట్లు భావించండి. కొంచెం అయినా ఆవేశం ఉంటే పూర్తి పాస్ కాలేరు. మంచిది.